కథ

# స్నేహానికి అర్థం

చలపతి ఫ్లైట్ దిగగానే మొదటగా చూడాలని, కలవాలని నిశ్చయించుకున్నది అతని స్నేహితుడు జగన్నాథాన్ని. పాతికేళ్లు కలిసి పెరిగారు. చెట్లంట, పుట్లంట, చెరువుగట్లంట 'స్నేహమేరా జీవితం' అని పాడుకుంటూ తిరిగిన ప్రియమిత్రులు వారిరువురూ.

చలపతి స్వభావరీత్యా శ్రీరామచంద్రుడు. కాని, జగన్నాథం శృంగారపురుషుడు.

జగన్నాథంతో స్నేహం చేస్తే అతని బుద్ధులన్నీ చలపతికి అంటుకుంటాయని, చలపతి తల్లిదండ్రులు ఎన్నిమార్లో గొడవపెట్టారు. కాని, చలపతి వినిపించుకోలేదు. ఇద్దరికీ ఇంచుమించు ఒక్కసారే పెళ్లిళ్లయ్యాయి.

చలపతి భార్య సంసారపక్షంగా, ఒదికగా ఉండేది. పెద్ద కట్నకానుకల కోసం ఆశించకుండా పేదింటి పిల్లలని తమ కోడలిగా చేసుకున్నారు చలపతి తల్లిదండ్రులు.

ఈ విషయంలో జగన్నాథానికి తీరని అన్యాయం జరిగిందనే చెప్పుకోవాలి.

ఇద్దరు చెల్లెళ్ల పెళ్లి చేయాలని చెప్పి, అతని నోరు నొక్కి, కట్నానికాశపడి అతనికి ఇష్టంలేని పెళ్లి చేశారతని తల్లిదండ్రులు.

భార్య విషయంలో ఎన్నో తీపికలలు కన్న జగన్నాథం తీవ్ర నిరాశా నిస్పృహలకి లోనయ్యాడు. ఆ తరువాత చలపతికి ఇద్దరు కొడుకులు, జగన్నాథానికి కొడుకు, కూతురు పుట్టారు.

ఇంతలో చలపతికి చెన్నైలో ఉద్యోగం రావడం, ఆ ఊరు వదిలిపెట్టి ఫ్యామిలీతో సహా మద్రాస్‌కి పయనమవడం జరిగింది.

చలపతి చెన్నైవెళ్లిన కొన్నాళ్లకే చలపతి తల్లిదండ్రులిద్దరూ ఏదో జబ్బు చేసి మరణించారు. దాన్తో చలపతికి పుట్టి పెరిగిన ఊరితో బంధం దాదాపుగా తెగిపోయింది.

మగపిల్లలిద్దరికీ మంచి ఉద్యోగాలయినాయి. ఆ యాంత్రిక జీవనం గడపలేక, జన్మభూమి మీద గాలి మళ్లి బాల్య స్నేహితునితో కొన్నాళ్లు ఆనందంగా గడుపుదామని ఇలా బయలుదేరి వచ్చాడు.

జగన్నాథం ఇల్లెక్కడుందో పోల్చుకోలేక పోయాడు. వెతుక్కుంటూ–

మెల్లగా ఆ ఇంటిని సమీపించి గేటు తీసుకొని లోనికి వెళ్లాడు చలపతి. పాతది పడగొట్టించి క్రొత్తగా కట్టిన బిల్డింగ్‌లా ఉంది.

ఎవరో అమ్మాయి చలపతిని తేరిపార చూసి ''ఎవరు కావాలండీ!'' అని అడిగింది.

''జగన్నాథం ..!''

''ఆయనగారికోసమా...ఆయనగారు ఇక్కడలేరు..!'' పెడసరంగా సమాధానమిచ్చింది ఆమె. ఇంతలో లోపలి నుండి జగన్నాథం భార్య వచ్చింది.

''ఎవరూ!'' అంటూ పరిశీలనగా చూసి ''మీరా! అన్నయ్యగారూ...బాగున్నారా..వదినగారు, పిల్లలు అందరూ కులాసానా..'' అంటూ ప్రశ్నించి చలపతిని లోనికి ఆహ్వానించింది.

''బాగానే ఉన్నానమ్మా! నువ్వు పిల్లలు కులాసానా! ఇంతకీ ఏడీ వాడు? ఈ అమ్మాయి లేరని చెప్తోంది!''

జగన్నాథం ప్రసక్తిరాగానే ఆమె వదనం మ్లానమైంది. కళ్లు చెమర్చాయి.

''ఏమ్మా! జగన్నాథం ఏడంటే మాట్లాడవు?''

''ఏడాదిగా ఆయన మాతో కలిసి ఉండటం లేదన్నయ్యా!'' కళ్లొత్తుకుంటూ చెప్పిందామె.

''కలిసి ఉండటం లేదా!'' విస్మయంగా అడిగాడు చలపతి.

''అవును..ఆయన రాసలీలలు మీకన్నా ఎక్కువగా తెలిసిన వారెవరుంటారు. ఎంతలా తిరిగినా నన్ను మాత్రం బాగానే చూసుకునేవారు. కాని ఆయన్ను ఎలా పట్టిందో ఏమోగాని ఓ వగలాడి వలవేసి పట్టుకుంది. దాని చూరుపట్టుకొని వేలాడ్డం మొదలెట్టారు. ఆఖరుకు అది చనిపోయినా..దాని కూతురుతో కలిసి అక్కడే ఉంటున్నారు!'' గద్గదికంగా చెప్పింది జగన్నాథం భార్య.

''అయితే..జగన్నాథం ఇప్పుడు ఎక్కడ ఉంటున్నాడో చెప్పగలరా!''

''చెరువు కట్ట మీద దాని ఇల్లొకటి ఏడిసింది..అక్కడే పడున్నారు..''

జగన్నాథం కూతురు విసురుగా సమాధానమిచ్చింది. వారి వద్దగ సెలవు తీసుకుని బయలుదేరాడు చలపతి. మెల్లగా నడుస్తూ చెరువుప్రక్క దారి తీశాడు.

చెరువుగట్టుమీద ఎత్తుగా రెల్లు గడ్డితో నేసిన పూరిల్లు అది. ఒక పర్ణశాలలా ప్రశాంతంగా ఉంది. ఇంటి చుట్టూ దడి కట్టి లోపల పూలమొక్కలు, పాదులు వేశారు. కర్రగేటు తీసుకొని లోనికి ప్రవేశించాడు చలపతి.

వాకిట్లో ఉన్న మొక్కలకి కుదుళ్లు కట్టి, నీరు పోస్తోందో పద్దెనిమిదేళ్ల అమ్మాయి. వెన్నెల తీగలా, నాజూగ్గా, కోమలంగా ఉందా అమ్మాయి. గేటు శబ్దానికి తలెత్తి చూసిందామె.

''ఎవరు కావాలండీ!'' సౌమ్యంగా ఉన్న కంఠస్వరం.

''అమ్మా! ఇక్కడ జగన్నాథంగారని ఒకాయన ఉండాలి..నేను, ఆయన బాల్య స్నేహితుడిని..మద్రాసు నుండి వచ్చాను..ఒక్కసారి పిలుస్తావా!''.

''ఓహో! బాబాయ్‌గారి ఫ్రెండా మీరు..అయితే మీరు..మీరు చలపతి అంకుల్..యామైకరెక్ట్!'' గుర్తుపట్టినట్లుగా అంటూ ''బాబాయ్ ఎప్పుడూ మీ గురించే చెప్తుంటారు..లోపలికి రండి అంకుల్!'' అంది అమ్మాయి ఆదరంగా.

లోపలికి వెళ్లిన చలపతిని ఓ వారగా ఉన్న కర్ర కుర్చీ తెచ్చి వేసి కూర్చోమంది. అవడానికి పూరిగుడిసె అయినా చాలా నీట్‌గా ఉంది. గోడల మీద ఒకటి, రెండు ప్రకృతి దృశ్యాలకు సంబంధించిన చిత్రాలు వ్రేలాడుతున్నాయి. వెదురుతో చేసిన పుస్తకాల రాక్..దాన్నిండా పుస్తకాలు..మంచి నీళ్లు తెచ్చిచ్చింది ఆ అమ్మాయి.

''లక్షణా! ఎవరమ్మా అవతల..!'' జగన్నాథం గొంతు వినబడింది.

''చలపతి అంకుల్ వచ్చారు బాబాయ్..తొందరగా రండి..!''

లక్షణ..ఎంత అందమైన పేరు..పేరే కాదు..మనిషి కూడా లక్షణంగా ఉంది. పెరట్లోంచి లోపలికి వచ్చిన జగన్నాథం ఆశ్చర్యానందాలతో మునిగిపోయాడు.

''ఒరే చలపతీ! ఎన్నాళ్లయ్యిందిరా నిన్ను చూసి..ఇప్పటికి నీకు పాత స్నేహితుడు జ్ఞాపకం వచ్చాడన్నమాట...!'' ఆప్యాయంగా చలపతిని కౌగలించుకున్నాడు జగన్నాథం.

పూలరంగడిలా ఉండే జగన్నాథం..వయసుడిగిన వాడిలా, రోగగ్రస్తుడిలా కనబడ్డాడు చలపతి కళ్లకు. ''ఒరే జగ్గూ..ఏంటిరా ఇలా అయిపోయావు?'' బాధ సుళ్లు తిరిగింది చలపతి గొంతులో.

''ఏం లేదురా! ఈమధ్య ఒంట్లో బాగాలేదు!'' అంటూ ఆ అమ్మాయివైపు తిరిగి–''అమ్మా! లక్షణా..భోజనాలకి ఏర్పాట్లు చూడమ్మా చలపతి ఇక్కడే భోం చేస్తాడు!'' అన్నాడు.

అలాగేనంటూ లోపలికి వెళ్లిపోయింది లక్షణ.

''రారా! అలా బయటకు వెళ్లి చెరువొడ్డున కూర్చుందాం!'' చలపతిని వెంటతీసుకుని చెరువుగట్టు దగ్గరకి నడిచాడు జగన్నాథం.

సాయంసంధ్య అలముకుంటోంది అప్పుడే...

''ఏమయినా కానీ..కట్టుకున్న భార్యను వదలి ఇలా ఇక్కడ ఉండటం నాకేం బాగా లేదురా!'' ఆవేదనగా అన్నాడు చలపతి.

గంభీరంగా మారిపోయింది జగన్నాథం వదనం.

''ఓహో..నేను వదిలేశానని ఆవిడ చెప్పిందా..ఎందుకో, ఏమిటో చెప్పలేదా?''

''అసలేం జరిగిందిరా..ఆవిడదేం నాకు చెప్పలేదు..''

''నాకు అసలు ఆమెను పెళ్లి చేసుకోవడమే ఇష్టం లేదని తెలుసు. అసలు నా కారెక్టర్ ఏంటో నీకు బాగా తెలుసు. స్త్రీ నాకున్న ఏకైక బలహీనత అని కూడా నీకు తెలుసు..అయినా..ఆవిడకి న్యాయం చెయ్యడానికే నేను ప్రయత్నించేవాడిని...ఆమెక్కూడా మొదట్నించీ నేనంటే చిన్నచూపు..కట్నం ఎక్కువ తెచ్చి నన్ను కొనుక్కున్నానన్న అహం. ఇవన్నీ నేను పరస్త్రీల వైపు మరింతగా ఆకర్షితుడిని అయ్యేట్లు చేశాయి. అలాంటి నేను...వసంత సేన పరిచయంతో ఒక మనిషిగా మారాను..''

''వసంతసేనా? ఆవిడెవరు?''

''లక్షణ తల్లి.''

''ఆమెకీ, నీకూ పరిచయమెలా అయింది?''

''ఒరే చలపతీ! నా దృష్టి పడిన ఏ ఆడదీ నానుండి తప్పించుకోలేదని నీకు తెలుసు...ఆడదాన్ని టాకిల్ చేయడంలో నా నేర్పు అమోఘమని నా మీద నాకే తగని నమ్మకం..అలాంటి నా నమ్మకాన్ని వమ్ము చేసి, నాలో స్త్రీలోని

త్వాన్ని పటాపంచలు చేసిన ఏకైక స్త్రీవ ర్తి వసంతసేన...

భర్త చనిపోయి, పదేళ్ళ చిన్న పిల్ల పాటు బ్రతుకు తెరువుకోసం మా ఊరికి వచ్చిందామె. ఈ ంట్లోనే ఊళ్లో పిల్లలందరినీ పోగు చేసి సంగీత పాఠాలు ప్పూ పొట్టపోసుకునేది. ఆమె సౌందర్యం వర్ణనాతీతం...నేనిం వరకు అనుభవించిన స్త్రీలందరూ ఒకెత్తు. ఈమె ఒక్కర్తీ ఒకె అనిపించింది. ఆమెనెలాగైనా పొంది తీరాలన్న దృఢ శ్చయం ఏర్పడింది నాలో.. ఒకనాటి సాయంత్రం అందం ముస్తాబయి ఇక్కడికి వచ్చాను. వస్తూనే నన్ను నేను రిచయం చేసుకున్నాను.. అప్పుడు స్నానించి వచ్చిన ఆ నీటి బిందువులతో, వానకు తడిసిన గులాబిలా ఉంది. తడి వంటిని పొత్తుకున్న దుస్తుల నుంచి ఆమె శరీరం ప డికాంతులీనుతోంది.



ఆమెనెంత దగ్గరగా చూసిన నా మనసు వశం తప్పింది...ఆమె అందాల్ని వర్ణిస్తూ, ఆమెను నాలో లీనం చేసుకుందామన్న కాంక్షతో దగ్గరగా అదుముకున్నాను..అంతే. నా చెంపఛెళ్లుమంది. నాలో నమ్మకం తునాతునకలయ్యింది.

నేనాశపడ్డ ఏ స్త్రీ నా కోరిక కాదనలేదు..కానీ ఈమె..మౌనంగా చెంప తడుముకుంటూ ఉండిపోయిన నా దగ్గరికి మెల్లగా వచ్చింది ఆమె..నా చెంప మీద సుతారంగా నిమిరింది.

ఆ స్పర్శ కాల్చేసేలా లేదు. కన్న తల్లి స్పర్శలా చల్లగా ఉంది.

క్షణం క్రితం నాలో ఉవ్వెత్తున ఎగిసిపడిన క్రోధజ్వాల చిత్రంగా చల్లారిపోయింది.

"చూడండి జగన్నాథం గారూ! స్త్రీని కేవలం ఒక అంగడి మ్మగా, శృంగారసాధనంగా చూడ్డం మానివేయండి..ఏ ప్రతి ఆడదాని ఎదలో తుల్లో నిక్షిప్తమైన అగాథంలాంటి ఓ నసుంటుందని గుర్తించండి..నేను ఒంటరి ఆడదాన్నే కావచ్చు. కాని..నాకు తోడుగా కొండంత మనోబలం కూడ ఉందని తెలుసుకోండి. మీరు ఇలా కనబడిన స్త్రీ వెనకాల పడుతుంటే..మీ భార్య ఇన్నాళ్ళు..ఎంత మనోవేదన అనుభ ంచిందో మీరూహించగలరా..మీరు ఆమెని పెళ్లి చేసుక , ఆమెకేం న్యాయం చేశారు? కనీసం ఒక్కనాడయినా మె మనసుని స్పృశించే ప్రయత్నం చేశారా..ఇంకెప్పుడూ ఇ పరాయి స్త్రీల పొందు కోసం ఆశించకండి...మీ భార్యని దరించండి.." అంది వసంతసేన..సూటిగా, పదునుగా న గుండెలను తాకాయి ఆ మాటలు.

ఇన్నాళ్లు నేను గడిపిన జీవిత మీద నాకు ఎంతగానో రోత కలిగింది. నా మీద నాకే అసహ ం కలిగింది.

నా బ్రతుకేమిటో నాకు తెలియ ప్పిన వసంతసేన మీద నాకు అపారమైన గౌరవం కలిగింది. ఆనాటి నుండీ నేను ఆడవారి వెకపడటం మానివేశాను. నాకు, వసంతసేనకు మధ్యన విడదీయరాని స్నేహం ఏర్పడింది. కాని..మా ఇద్దరి స్నేహానికి వింత రంగులు పులిమిందిలోకం..బహుశా అన్నాళ్లు నేను అడ్డూ అదుపులేక గడిపిన విశృంఖల జీవితమే అందుకు కారణమేమో!

నా మూలంగా సచ్చరిత్ర కలిగిన ఆమె శీలానికి మచ్చ రావడం నేను సహించలేకపోయాను.

కాని..వసంతసేన నన్ను మందలించింది. మన మనసులలో ఎటువంటి కల్మషం లేనప్పుడు..లోకులు ఆడే మాటలకు మనం వెరవనవసరం లేదంది..

ఆవిధంగా మా ఇద్దరి అనుబంధం బలపడింది. అది అమలిన బంధం.."

కాని..జగన్నాథం భార్యను ఎందుకు వదిలి దూరంగా ఉంటున్నాడో అర్థమవలేదు అంత విన్న చలపతికి. అమాటే అడిగాడు అతన్ని..

"నేను కావాలని ఆమెను వదిలేయలేదురా..ఆమే నన్ను దూరం చేసుకుంది..కొన్నాళ్ళ క్రిందట హఠాత్తుగా నాకు అనారోగ్యం మొదలయ్యింది. డాక్టర్ చేత పరీక్ష చేయించుకుంటే, ఒక కిడ్నీ దెబ్బతిందని, వెంటనే కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్ చేయాలని, డోనర్ ఎవరయినా ఉంటే చూసుకోమని చెప్పారు. డబ్బుంటే కాని కిడ్నీని ఎవరమ్ముతారు.. నా దగ్గర అంత డబ్బు లేదు. నా వారెవరూ నా కోసం కిడ్నీని దానిమిచ్చేటందుకు అంగీకరించలేదు. ఆఖరికి నా భార్య కూడా నన్ను విస్మరించింది. అలాంటి పరిస్థితుల్లో వసంతసేన నేనెంతగా వారించినా వినకుండా తన కిడ్నీని నాకు దానమిచ్చి, నన్ను బ్రతికించింది. బాధాకరమైన విషయం ఏమిటంటే నాకు కిడ్నీ దానమిచ్చిన మరో ఆర్నెల్లకి ఆమె భయంకర విష సర్పం కరచి హఠాత్తుగా మరణించింది. ఏ తోడు లేకుండా ఒంటరిగా మిగిలిపోయిన లక్షణకి అండగా నిలిచి, ఆదుకొని, వసంతసేన ఋణం తీర్చుకోవాలని అనుకున్నాను.

లక్షణను నాతో మా ఇంటికి తీసుకెళ్లాలని నిర్ణయించుకొని నా భార్య పిల్లలతో సంప్రదించాను. ఉంపుడుగత్తె కూతుర్ని ఇంట్లో ఉంచుకోలేనని నా భార్య నిష్కర్షగా చెప్పేసింది. ఒక అనాథ వారితో సమానంగా ఈ ఇంట్లో తిరగడాన్ని నా పిల్లలు హర్షించలేమన్నారు.

వసంతసేన కూతుర్ని చుక్కాని లేని నావలా, నిర్దాక్షిణ్యంగా నడి సంద్రంలో ముంచేయడానికి నా మనసు అంగీకరించలేదు. అందుకే..వాళ్లకి దూరంగా లక్షణతో కలిసి నేనీ ఇంట్లో ఉంటున్నాను..లక్షణకి బుద్ధిమంతుడైన, యోగ్యుడైన వరుడిని తెచ్చి కట్టబెట్టి, నా ఋణం తీర్చుకునేవరకూ..నా భార్యా, పిల్లలకి దూరంగా ఉండటం తప్పనిసరి..ఇది తప్పేమో..నా భార్యకు అన్యాయం చేస్తున్నాన్న నేమో నన్న ఫీలింగ్ అప్పుడప్పుడు కలిగినా కర్తవ్యం ముందు అది సరేననిపిస్తుంది."

దీర్ఘంగా నిట్టూర్చాడు జగన్నాథం.

జగన్నాథం చెప్పింది విన్నాక అతని నిర్ణయం సమంజసమేననిపించింది చలపతికి.

భోజనాలు చేసి వాకిట్లో వేసిన మంచాల మీద పడుకున్నారిద్దరూ. శుక్లపక్షం చంద్రుడు కాంతులు విరజిమ్ముతున్నాడు.

"ఇదుగో అంకుల్..తాంబూలం వేసుకోండి..!" ప్లేట్లో తమలపాకులు, వక్కలు, యాలకులు, సున్నం తెచ్చి అందించింది లక్షణ.

వాటన్నింటినీ చూడగానే చలపతి మస్తిష్కంలో ఏదో ఆలోచన తళుక్కుమంది. తమలపాకుల్లో వక్కలుంచి అవి జగన్నాథం చేతుల్లో పెట్టాడు చలపతి.

"ఇదేమిట్రా..!" ఆశ్చర్యంగా అడిగాడు జగన్నాథం.

"ఆడపిల్లల్లేని నా ఇంటికి, లక్షణని కోడలుపిల్లగా తీసుకెళ్లాలని నిశ్చయించుకున్నాను..ఇది నిశ్చయతాంబూలం అనుకో!" మెల్లగా అన్నాడు చలపతి.

"ఒరే! చలపతీ..లక్షణ గురించి పూర్తిగా తెలియకుండా!"

"అక్కర్లేదురా...నువ్వు చెప్పిన మాటలను బట్టి వసంతసేన విలక్షణమైన వ్యక్తిత్వం అర్థమైంది. లక్షణ అంతకన్నా గొప్ప వ్యక్తి అవుతుంది. నా కొడుక్కి భార్య కాదగిన యోగ్యత కేవలం లక్షణకు మాత్రమే ఉంది!" స్థిరంగా చెప్పాడు చలపతి.

★

**కె.కె. భాగ్యశ్రీ**